నేడు మన దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు

1. జాతీయ అక్షరాస్యతా ప్రచార దళాన్ని ఏర్పాటు చేసిన సంవత్సరం ____.
2. ఆంధ్ర రాష్ట్రం అవతరించిన సంవత్సరం ____.
3. వరకట్న నిషేధ చట్టం చేసిన సంవత్సరం ____.
4. బాలికల కనీస వివాహ వయసు ____
5. మన రాజ్యాంగంలోని ____ అధికరణ చిన్న పిల్లలతో కఠినమైన పనులు చేయించడాన్ని నిషేధించింది.
6. జీవించే హక్కును ప్రసాదించిన ప్రాథమిక హక్కు____.
7. ____ రిట్ అకారణంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయడానికి కల్పించిన అవకాశం.
8. ____ అనే ప్రభుత్వ పత్రం 2005 సంవత్సరం నాటికి సార్వత్రిక విద్యా గమ్యాన్ని సాధించాలనే ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెప్పింది.
9. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినం ____.
10. ____ ప్రాతిపదికన రాష్ట్రాలను పునర్‌వ్యవస్థీక రించారు.
11. 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్ర అక్షరాస్యత శాతం ____
12. జాతీయ బాలల విధానాన్ని ____ సంవత్సరం లో ప్రచురించారు.
13. భారతదేశ జనాభాలో ____ శాతం మంది షెడ్యూల్డ్ కులాల వారు ఉన్నారు.
14. భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రం __.
15. మత హక్కు అనేది ఒక ____ హక్కు.
16. అతి తక్కువ మహిళా అక్షరాస్యత కలిగిన రాష్ట్రం _.
17. 'భూమి పుత్రులు' అనే సిద్ధాంతం ____లో అంతర్భాగం.
18. వ్యక్తుల, సమాజాల అభివృద్ధిలో ____ప్రధాన పాత్ర వహిస్తుంది
19. ప్రపంచంలోని నిరక్షరాస్యుల్లో అధికంగా ____ లోనే ఉన్నారు.
20. అన్ని రాష్ట్రాల కంటే _లో అక్షరాస్యత చాలా తక్కువ.
21. మతతత్వం ఒక ____ భావన.
22. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం ____ కమిషన్ కృషి చేస్తోంది.
23. రాజ్యాంగంలోని ____ ప్రకరణం అల్ప సంఖ్యాక వర్గాలు తమ భాష, మత సంస్కృతిని పరిరక్షించు కునే హక్కును ప్రసాదించింది.
24. మన దేశంలో అస్పృశ్యతను ____ అధికరణం ద్వారా నిషేధించారు.
25. మహిళా హక్కుల పరిరక్షణకు ____ నిరోధక చట్టాన్ని ప్రవేశపెట్టారు.
26. పౌర హక్కుల్లో అతి ప్రధానమైన హక్కు ____.

27. _____ నిరోధక చట్టం, 1988ను అవినీతిని నిరోధించడానికి ప్రవేశ పెట్టారు.

28. అవినీతిని నియంత్రించాలంటే _____ ముఖ్యం.

జవాబులు

1. 1988; 2. 1953; 3. 1961; 4. 18 ఏళ్లు; 5. 24వ; 6. స్వేచ్ఛా హక్కు (21వ అధికరణం); 7. హెబియస్ కార్పస్; 8. అందరికీ విద్య (1990); 9. నవంబర్ 1, 1956; 10. భాషా; 11. 61.11; 12. 1974; 13. 18; 14. ఆంధ్ర రాష్ట్రం; 15. ప్రాథమిక; 16. బీహార్; 17. ప్రాంతీయతత్వం; 18. అక్షరాస్యత; 19. భారతదేశం; 20. బీహార్; 21. సంకుచిత; 22. మైనారిటీ; 23. 29వ; 24. 17వ; 25. గృహ హింస; 26. జీవించే హక్కు; 27. అవినీతి; 28. పారదర్శకత.

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు

1. సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలేవి?
2. షెడ్యూల్డ్ జాతులు, తెగల స్థితిగతులను మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలేవి?
3. మన దేశంలో స్త్రీల భవిష్యత్ చిత్రాన్ని వివరించండి?

2 మార్కులు

1. బాలల హక్కులేవి?
2. మాదక ద్రవ్యాలకు బానిస కావడం వల్ల కలిగే ప్రమాదాలేవి?
3. మన దేశంలో ప్రాంతీయతత్వం గురించి తెలపండి?

1 మార్కు

1. జీవించే హక్కు అంటే ఏమిటి?
2. మతతత్వం అంటే ఏమిటి?
3. లంచగొండితనం అంటే ఏమిటి?
4. కుల తత్వం అంటే ఏమిటి?